95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 సంచిక 45

గురువారం 03-04-2025 పేజీలు:8 వెల 2రూ.




## బీసీలను బలపర్చాలనే ఆలోచనకు భాజపా వ్యతిరేకం

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో దిల్లీ జంతర్‌మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా కొనసాగుతోంది.**

**బీసీ సంఘాల ధర్నా - సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన వ్యాఖ్యలు**

- బీసీల గొంతు వినిపించేందుకు ధర్నా ఏర్పాటు.
- కోర్టుల ప్రకారం జనాభా లెక్కలు తేలాల్సిందే, కులగణన అనివార్యం.
- జనగణనతోపాటు కులగణన చేపట్టాలన్న కాంగ్రెస్ నిర్ణయం.
- బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచనకు భాజపా వ్యతిరేకం.
- కులగణన ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలి.



దిల్లీ: బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో దిల్లీ జంతర్‌మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయి. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి.జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది మా పార్టీ నిర్ణయం. బీసీలను బలపర్చాలనే ఆలోచనకు భాజపా వ్యతిరేకం. బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021 జనాభా లెక్కలను వాయిదా వేశారు. జనగణనతోపాటు కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆ నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలి" అని సీఎం అన్నారు.

## నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా చూస్తూ ఉండాల్సిందేనా?: సుప్రీంకోర్టు

దిల్లీ: ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. భారాస ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

2లో

## కంచ గచ్చిబౌలి భూముల్లో రేపటివరకు పనులు ఆపాలి

- నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి.




2లో

## మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్



హైదరాబాద్, : హైదరాబాద్ నగరవాసులకు మెట్రో సేవలు ఎంతో కీలకంగా మారాయి. ఎందుకంటే నగరంలో ఏ ప్రదేశానికి వెళ్లాలన్నా ట్రాఫిక్ సమస్య వల్ల చాలా సమయం పడుతుంది. అదే మెట్రోలో వెళితే.. నిమిషాల్లో వెళ్లవచ్చు. అందుకే చాలామంది మెట్రోలోనే ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో మెట్రో సేవల సమయాన్ని పొడిగించాలని ఎప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నారు. మన భాగ్యనగరంలో తక్కువ కాలంలోనే పాపులర్‌గా మారిన మెట్రో రైలు సర్వీసులు విషయంలోనూ అనేక మంది ప్రయాణికులు రాత్రి 12 గంటల వరకు సేవలు సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు. ఎట్టకేలకు అది నెరవేరింది. ప్యాసింజర్లకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది హైదరాబాద్ మెట్రో.

2లో

## ఉద్రిక్తంగా హెచ్‌సీయూ ప్రాంతాలు

**విద్యార్థులను చితకబాదిన పోలీసులు**

హైదరాబాద్, హెచ్‌సీయూ భూములను కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్‌పై హెచ్‌సీయూ విద్యార్థులు పోరుబాట కొనసాగిస్తూనే ఉన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాలంటూ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక బుధవారం ఉదయమే హెచ్‌సీయూ క్యాంపస్‌ను వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. క్యాంపస్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేశారు. యూనివర్సిటీ లోపలికి బయటి వ్యక్తులను రానివ్వకుండా, విద్యార్థులను బయటకు రానివ్వకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం ఉదయం హెచ్‌సీయూ క్యాంపస్‌లో ప్రొఫెసర్లు, విద్యార్థులు నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రొఫెసర్లు, విద్యార్థులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. దొరికిన విద్యార్థులను దొరికినట్లు లాఠీలతో చితకబాదారు. పోలీసుల తీరుపై ప్రొఫెసర్లు విద్యార్థులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా నినదిస్తూ, పోలీస్ జులుం నశించాలని నినాదాలు చేశారు. దీంతో హెచ్‌సీయూ క్యాంపస్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.



## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

**హెచ్‌సీయూ ఘటన ఫలితం రేవంత్ అనుభవిస్తాడు**
**రేవంత్‌ను జైలులో పెడితే కానీ.. రాష్ట్రం ప్రశాంతంగా ఉండదు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**




హైదరాబాద్, ఎంతమంది మేధావులు, విద్యావంతులు హెచ్చరిస్తున్నా హెచ్‌సీయూ భూములను లాక్కుకుంటున్నారని.. ఇది ఫలితం రేవంత్‌రెడ్డి తప్పక అనుభవిస్తాడని ఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. హెచ్‌సీయూ బయో డైవర్సిటీ పార్క్ విధ్వంసం, భూముల కుంభకోణంలో కాంగ్రెస్ గుంట నక్కల ముఠాపై వెంటనే సుమోటోగా కింది కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972లోని సెక్షన్ 29, అటవీ సంరక్షణ చట్టం 1980లోని సెక్షన్ 2, తెలంగాణ వాల్టా చట్టం 2002లోని సెక్షన్ 35 కింద

2లో

## అక్రమ మైనింగ్ కేసు.. కాకాణి గోవర్ధన్‌కు మరోసారి నోటీసులు




2లో

## ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకే భూముల అమ్మకం : ఎర్రోళ్ల శ్రీనివాస్



ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకు.. గల్లీలో భూములను తెగనమ్ముతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగినట్లుగా సెంట్రల్ యూనివర్సిటీలోనూ లాఠీఛార్జ్ జరుగుతుందని మండిపడ్డారు. విద్యార్థులను గదుల్లోకి వెళ్లి లాక్కొచ్చి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఒక్క తెలంగాణలే లేరని.. దేశ నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి చదువుకుంటున్నారని.. విద్యార్థులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పోరాటానికి తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. భట్టి, శ్రీధర్‌బాబు సెంట్రల్ యూనివర్సిటీలోనే చదివారని.. సెంట్రల్ యూనివర్సిటీపై భట్టి, శ్రీధర్ బాబుకు ప్రేమ లేదా? అని నిలదీశారు.

విద్యార్థులు చేస్తున్న పోరాటానికి భట్టి, శ్రీధర్ బాబు మద్దతు తెలుపుతారని అనుకున్నామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములపై విద్యార్థులకు ప్రయోజనం లేదని.. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని తిట్టడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎజెండా లేదని విమర్శించారు. పేమెంట్ బ్యాచ్ ఎవరో అందరికీ తెలుసునని.. ఢిల్లీ బాసుల జేబులు నింపేందుకే గల్లీలో భూములు అమ్ముతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం, పీసీసీ, మంత్రి పదవులు, ఎమ్మెల్యే కావాలంటే పేమెంట్ ఇవ్వాల్సిందేనని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఇందిరమ్మను అవమానించారని.. తెలంగాణ, ఆంధ్రా ఉద్యమంలో ఇందిరా గాంధీ సెంట్రల్ యూనివర్సిటీ స్థాపించారని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఇందిరాగాంధీ నాటిన మొక్కను తీసిన కలుపు మొక్కలు మీరు అంటూ ధ్వజమెత్తారు.

ఇందిరమ్మ ఇచ్చిన భూమిని రూ.30వేల కోట్లకు అమ్మాలని గుంటనక్కలు చూస్తున్నాయని.. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పడం ఒక బోగస్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. నాడు గురువు భూమి ఇచ్చిపోతే.. నేడు శిష్యుడు భూమిని అమ్ముతున్నాడని మండిపడ్డారు. 2004లో వైఎస్ సీఎం అయ్యాక భూకేటాయింపులు రద్దు చేశాక.. ఎట్లా రద్దు చేస్తారని రేవంత్ రెడ్డి అన్నారని.. నాడు చంద్రబాబు నాయుడు కేంద్రంలో కీలకంగా ఉన్నారు కాబట్టి 400 ఎకరాల భూమిని బిల్లీరావు అనే ప్రైవేటుకు వ్యక్తికి ఇచ్చారని.. రాజ్యాంగ సవరణ ద్వారా 2,300 ఎకరాలు సెంట్రల్ యూనివర్సిటీకి కేంద్రం ఇచ్చిందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి ఇచ్చిన భూమిని టాటా కంపెనీకి 200 ఎకరాలు, ఇంకో కాలేజీకి 100 ఎకరాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 370 ఎకరాల భూమి సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో లేదన్నారు. 400ఎకరాల భూమిని కాపాడింది బీఆర్ఎస్ ప్రభుత్వమని.. 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి తనఖా పెట్టి రూ.30వేలకోట్లు తీసుకున్నారన్నారు. 400 ఎకరాల భూమిని వేలం వేసే విధంగా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. 400 ఎకరాలు కాపాడేందుకు రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ చేసిన ప్రయత్నం లేదా..? అంటూ ప్రశ్నించారు. 400 ఎకరాలు మేమే తెచ్చినట్లు రేవంత్ రెడ్డి క్రెడిట్ కొట్టేస్తున్నారని.. దామగుండంలో అడవులను మొత్తం నరికారని.. అంబేద్కర్ యూనివర్సిటీ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారు. హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వం కన్నుపడిందని.. నాటి చంద్రబాబు.. నేటి రేవంత్ రెడ్డి పాలనకు తేడా లేదన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్ పార్టీ విధ్వంసం చేసిందని.. సర్క్యులర్ ఇచ్చి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులను రెచ్చగొట్టారని.. ఇప్పుడు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులతో పెట్టుకున్నారని మండిపడ్డారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు తారుమారు అయ్యాయని.. భూములను అమ్మి ప్రభుత్వాన్నినడుపుతున్నారని విమర్శించారు.

## అసెంబ్లీలో రేవంత్ వ్యాఖ్యలపై 'సుప్రీం' ఆగ్రహం.. సీఎంను హెచ్చరించాలని న్యాయవాదికి సూచన..!

తెలంగాణ అసెంబ్లీలో ఎవరు పార్టీ మారినా ఉప ఎన్నికలు రావు అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పార్టీ ఫిరాయింపులపై కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి మారినా ఉప ఎన్నికలు రావంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేసిన విషయం తెలిసిందే. విచారణ సందర్భంగా పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది సుందరం సీఎం ప్రకటనను బెంచ్‌కు చదివి వినిపించారు.

'గౌరవనీయులైన స్పీకర్ సర్ తమరి ద్వారా నేను ఒకటి చెప్పదలుచుకున్న. ఎవరైతే సభ్యులున్నరో వాళ్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు. ఏ ఉపఎన్నికలూ రావు. వారు కోరుకున్నా ఉపఎన్నికలు రావు. అటోళ్లు ఇటొచ్చినా, ఇటోళ్లు అటుపోయినా ఉపఎన్నికలు రావు' అంటూ వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై జస్టిస్ గవాయ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలో ఇలా చెప్పి.. సీఎం పదో షెడ్యూల్‌ను అపహాస్యం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. తాను సీఎం తరఫున హాజరుకాకపోవడంతో ఆ ప్రకటన గురించి వివరించలేకపోతున్నారని తెలిపారు. గతంలోనూ మరో కేసులో సీఎంని మందలించిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. 2024 ఆగస్టులో 2015 నాటికి ఓటుకు నోటు కేసు విచారణను బదిలీ చేయాలన్న పిటిషన్‌ను విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కే కవితకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండించిన విషయం తెలిసిందే.

చట్టసభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌ని సీఎం స్థాయి హోదాలో ఉన్న అపహాస్యం చేయడం కిందకే వస్తుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కాకుండా సీఎంను హెచ్చరించాలని న్యాయవాది ముకుల్ రోహత్గికి సూచించింది. ఎట్టి

## నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా చూస్తూ ఉండాల్సిందేనా?: సుప్రీంకోర్టు



మొదటిపేజీ తరువాయి

తెలంగాణ స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా తగిన చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టులో ఇటీవల భారాస నేతలు పిటిషన్ దాఖలు చేశారు. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గత వారం వాదనలు ముగిశాయి. తాజాగా స్పీకర్ తరఫున రోహత్గీ వాదనలు వినిపిస్తూ పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

"స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవు. ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే జ్యుడిషియల్ సమీక్షకు అవకాశముంటుంది. స్పీకర్ కాలపరిమితితో నిర్ణయం తీసుకోవాలని కోర్టు చెప్పడం భావ్యం కాదు. ఒకవేళ సూచనలు చేస్తే స్వీకరించాలా? లేదా? అనేది స్పీకర్ నిర్ణయమే. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదు" అని ముకుల్ రోహత్గీ వాదించారు.

అనంతరం జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? ఆయనకు విజ్ఞప్తి చేయడమో.. ఆదేశించడమో చేయలేమా అని ప్రశ్నించారు. అనంతరం రోహత్గీ స్పందిస్తూ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే పిటిషన్ వేశారన్నారు. ఒకదాని తర్వాత మరొక రిట్ పిటిషన్లు దాఖలు చేస్తూ వచ్చారని.. కనీసం ఆలోచించే అవకాశం కూడా లేకుండా పిటిషన్లు వేశారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

ముకుల్ రోహత్గీ వాదనల్లో జస్టిస్ బీఆర్ గవాయ్ జోక్యం చేసుకున్నారు. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని చెప్పారు. నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోతే కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా? అని ప్రశ్నించారు. ఫిరాయింపుపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని రోహత్గీ అన్నారు. "2024 మార్చి 18న పిటిషనర్లు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. 2025 జనవరి 16న 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. స్పీకర్ తన విధులు నిర్వర్తిస్తున్నారు" అని కోర్టుకు తెలిపారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై కేసీఆర్ సన్నాహక సమావేశం..!



భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎర్రవెల్లిలోని నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలు సమావేశానికి హాజరయ్యారు. ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లపై కేసీఆర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలకు సూచించారు. నియోజకవర్గానికి లక్ష మందికి తగ్గకుండా సభకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. మహాసభ ప్రజలకు మనోధైర్యం వచ్చేలా ఉండాలని.. మహాసభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని నేతలకు సూచించారు.

సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కే ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన నేతలు, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్ గుప్తా, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే, నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## గురువు చంద్రబాబు బాటలో.. శిష్యుడు రేవంత్‌రెడ్డి : జగదీశ్‌రెడ్డి

%జీుస్త్రుబుఎఅంష్ట్ర =వఎఎఎ% ఎ కేసీఆర్ హరితహారం చేస్తే.. కాంగ్రెస్ హరిత సంహారం చేస్తోందని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హెచ్‌సీయూ వ్యవహారంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై ఆయన నిప్పులు చెరిగారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న జంతువులు చిత్రహింసలకు గురవుతున్నాయని.. తమ బాధ్యత కాకపోయినా విద్యార్థులు పోరాటం చేస్తున్నారన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే అధికారులతో మాట్లాడి.. పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి నాటకం ఆడుతున్నాయని.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు చిత్తశుద్ధి ఉంటే సెంట్రల్ యూనివర్సిటీలోకి రాకుండా పోలీసులను అడ్డుకోవచ్చన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ అధికారిగా వీసీ ఉంటారని.. డ్రోన్ కేమెరాలతో జేసీబీ వీడియోలు తీస్తే ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేశారన్నారు.

### హైడ్రా, రంగనాథ్ ఎక్కడా?

బీజేపీ సహాయంతోనే రేవంత్ రెడ్డి 400 ఎకరాల భూమిని తీసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి హక్కు ఉంటుందని, పార్కులను, అడవులను ప్రభుత్వం అమ్ముతుందా ? అని ప్రశ్నించారు. సెంట్రల్ యూనివర్సిటీపై రేవంత్ రెడ్డికి హక్కు లేదని.. సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో ఇప్పటి వరకు తెలియదన్నారు. ఫోర్త్ సిటీలో, ఫ్యూచర్ సిటీలో భూమి ఇచ్చుకోవచ్చు కదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గురువు లాగా అద్భుతమైన ఫోర్త్ సిటీ కడతామని రేవంత్ రెడ్డి అంటున్నారని.. 400 ఎకరాలు ప్రభుత్వానిది అయితే దొంగల్లాగా అర్ధరాత్రి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. 400 ఎకరాల భూముల్లో ప్రభుత్వ పెద్దల చీకటి కోణం ఉందని.. 400 ఎకరాల భూమిపై చీకటి ఒప్పందం ప్రభుత్వం చేసుకుందని ధ్వజమెత్తారు. ఐటీ పార్కులు ఫోర్త్ సిటీలో ఎందుకు కట్టకూడదు..? చాలా ఐటీ పార్కుల్లో స్థలం ఉందని.. గురువు రియల్ ఎస్టేట్ దందా కోసం భూమిని ప్రైవేటు వాళ్లకు కట్టబెట్టారో ఇప్పుడు శిష్యుడు అదే బాటలో నడుస్తున్నారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో మూడు చెరువులు ఉన్నాయని.. హైడ్రా, రంగనాథ్ ఎక్కడికి వెళ్లారో తెలియడం లేదన్నారు. సేవ్ హెచ్‌సీయూ అనే స్లోగన్‌కు ఐదులక్షల మంది మద్దతు తెలిపారని.. ఐదు లక్షల మంది పేయిడ్ బ్యాచేనా? అంటూ ధ్వజమెత్తారు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్

మొదటిపేజీ తరువాయి

మెట్రో రైల్ సమయం పొడిగించారు. పెరుగుతున్న ప్రయాణికుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మెట్రో రైల్ సమయాన్ని పొడిగించారు హైదరాబాద్ మెట్రో అధికారులు. మారిన టైమింగ్స్ ప్రకారం.. ఇక మీదట సోమవారం నుంచి శుక్రవారం వరకు.. ఆయా టెర్మినల్ స్టేషన్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో రైలు ప్రారంభం అవుతుంది. అప్పటి నుంచి రాత్రి 11 గంటల 45 నిమిషాల దాకా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. శనివారం నాడు ఆయా టెర్మినల్ మెట్రో స్టేషన్ నుంచి ఉదయం 6 గంటలకు తొలి మెట్రో స్టార్ట్ అవుతుంది. రాత్రి 11 గంటల వరకు రైళ్ల సేవలు అందుబాటులో ఉంటాయి. ఇక నుంచి ఆదివారం నాడు ఉదయం 7 గంటలకు ఆయా టెర్మినల్ స్టేషన్ నుంచి ఫస్ట్ మెట్రో రైలు మొదలవుతుంది. సండే కూడా రాత్రి 11 గంటల వరకే రైళ్ల రాకపోకలు ఉంటాయి.

## అడవులో వణ్య ప్రాణాలు ఘోష వినపడటం లేదా..?

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి, అతనికి సహకరిస్తున్న మంత్రులందరిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి. అప్పుడే తెలంగాణ సురక్షితంగా ఉంటుంది అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. ఊర్లలో ఎడ్ల బండి మీద ఇల్లు కట్టడానికి వాగు నుండి తట్ట ఇసుకను తీసుకపోతే ఆ బండిని సీజ్ చేసి స్టేషన్‌లో పెట్టే పోలీసులు, రెవెన్యూ అధికారులకు.. అడవిలో వన్యప్రాణుల ఘోష వినిపించడం లేదా..? బుల్డోజర్లు కనిపించడం లేదా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ ఎక్కడ? విద్యార్థులను కిరాయి ఉద్యమకారులన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి రియల్ దందాలపై ఉన్నతస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాఘవ కన్స్ట్రక్షన్స్ కడుతున్న కట్టడాలను ప్రజలు ఎవరూ కొనకుండా బహిష్కరించాలి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

## కంచ గచ్చిబౌలి భూముల్లో రేపటివరకు పనులు ఆపాలి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న ధర్మాసనం.. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏప్రిల్ 3 (గురువారం) వరకు పనులు ఆపాలని ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది.

కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు కొనసాగాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) తరఫున ఎల్. రవిశంకర్ వాదనలు వినిపించారు. "గత ఏడాది జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీ(%u+××జ%)కి ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయినా సుప్రీంకోర్టు తీర్పులకు లోబడే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల వద్ద భారీ వాహనాలను ఉపయోగించి చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీ వేయాలి.

వన్య ప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ పర్యటించాలి. నెల రోజుల పాటు అధ్యయనం చేయాలి. అక్కడ మూడు లేక్‌లు ఉన్నాయి. రాక్స్ ఉన్నాయి. ఎన్నో రకాల అరుదైన జంతువులున్నాయి. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. అయితే, ఇక్కడ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ భూముల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి" అని కోర్టుకు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. "2004లో ఈ భూమిని ఐఎంజీ అకాడమీకి అప్పగించారు. ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఈ భూములను వినియోగించలేదు. దీంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసింది. ఆ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదు. దీనికి ఆనుకొని ఉన్న హెచ్‌సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారు. నాలుగు హెలీప్యాడ్‌లున్నాయి. హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయి. పిటిషనర్ల వాదనల ప్రకారం ఆయా ప్రాంతాలను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ లెక్కన హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదు" అని ఏజీ వాదనలు వినిపించారు.

ఇప్పటివరకు ఈ భూమి అటవీ భూమి అని ఒక్క వాదన కూడా లేదు. కంచ గచ్చిబౌలి భూములు.. అటవీ భూములని ప్రభుత్వం సైతం ఎక్కడా నోటిఫై చేయలేదన్నారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు కేటాయించిన స్థలం మాత్రమేనని.. అటవీ భూమి కానే కాదన్నారు. నిజాం కాలం నుంచి ఈ భూమి.. బీడు భూమిగానే ఉందని కోర్టుకు తెలిపారు. అయితే, ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని హైకోర్టు ఏజీని ప్రశ్నించింది. సర్వే నెంబర్ 25లో ఉన్న ఈ భూములను పలు అవసరాలకు కేటాయిస్తూ వచ్చారని న్యాయస్థానానికి తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం రేపటి వరకు ఆ భూముల్లో పనులు ఆపాలని ఆదేశిస్తూ.. పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది.

## అక్రమ మైనింగ్ కేసు.. కాకాణి గోవర్ధన్‌కు మరోసారి నోటీసులు

మొదటిపేజీ తరువాయి




హైదరాబాద్: అక్రమ మైనింగ్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ వైకాపా నేత కాకాణి గోవర్ధన్ రెడ్డికి నెల్లూరు జిల్లా పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలోని కాకాణి నివాసానికి వెళ్లిన కావలి డీఎస్పీ నేతృత్వంలోని పోలీసు బృందం.. ఆయనకు నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. కాకాణి ఇంట్లో లేరని చెప్పడంతో ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చారు. అక్రమ మైనింగ్ కేసులో ఏప్రిల్ 3న (గురువారం) నెల్లూరు రూరల్ డీఎస్పీ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు సార్లు కాకాణికి నోటీసులు అందజేసినప్పటికీ ఆయన విచారణకు హాజరుకాకపోవడంతో మరోసారి నోటీసులు ఇచ్చారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ ల మూడు నెలల వేతనాన్ని వెంటనే ఇవ్వాలి.

**ఉపాధి హామీ కూలీలకు రెండు నెలల బకాయిలు వెంటనే ఇవ్వాలి.**

**వారం రోజుల్లో బకాయిలు ఇవ్వకుంటే కలెక్టర్ ను ముట్టడిస్తాం.**

**పనిచేయండి.. కూలి అడగకండి. అధికారుల నోటి దురుసుతనం మానుకోవాలి.**

**పని ప్రదేశంలో మంచినీళ్లు, టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సమకూర్చాలి.**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్.**





**95 న్యూస్ ఏప్రిల్ 2 సంగారెడ్డి జిల్లా స్టాపర్ గోపాల్**
సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల బృందం పర్యటించడం జరిగింది.కూలీలు వారి సమస్యలను బృందం నాయకులకు వివరించారు.
ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ. 2005లో ఉపాధి హామీ చట్టం వచ్చిందని,2006 నుండి ఉపాధి హామీ పనులు కూలీలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, ధరలు పెరిగినప్పుడల్లా కూలి పెంచాలని చట్టాలు చెబుతున్న పాలకులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ ల మూడు నెలల వేతనాలు ఉపాధి కూలీల రెండు నెలల పని బకాయిలు వెంటనే ఇవ్వాలని,పనిచేసిన 15 రోజుల్లో ఉపాధి హామీ డబ్బులు ఇవ్వాలని చట్టం చెబుతుంటే చట్టాన్ని అమలు చేసేటువంటి అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని అన్నారు.కూలీలకు ప్రతినెల డ్వాక్రా చిట్టీలు ఇతర కుటుంబ ఖర్చులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రతి 15 రోజులకు ఒకసారి కచ్చితంగా ఉపాధి హామీలో డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని చట్టం చెబుతున్న పాలకులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పని ప్రదేశంలో మంచినీళ్లు టెంట్లు మెడికల్ కిట్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉంచాలని వడదెబ్బతో కూలీలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు. వేసవికాలంలో నేల గట్టిగా ఉండడంతో చేతులకు బొబ్బలు వస్తున్నాయని సమ్మర్ అలవించును 30 నుండి 40 శాతం ఇవ్వాల్సినటువంటిది కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, సమ్మర్ అలవెన్స్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. ఎంపీల వేతనాలు లక్ష నుండి లక్ష 40 వేలకు పెంచుకున్నారని, ఎంపీలు పార్లమెంటు సమావేశాల సందర్భంగా రోజుకు అలవెన్స్ 2000 నుండి 2500 పెంచుకున్నారని, కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు 16 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసినప్పుడు కూలీలకు బడ్జెట్లో సంవత్సరానికి రెండున్నర లక్షల కోట్లు ఎందుకు కేటాయించి రోజు కూలి 600 ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు.(%చీవీమీ%) నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం వెంటనే రద్దు చేయాలని,పనిచేసిన తర్వాత కూలీలు ఫోటోల కోసం ఒంటిగంట వరకు పని ప్రదేశంలో ఉండాల్సి వస్తుందని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి 15 రోజులకు ఒకసారి కూలీ డబ్బులు ఇవ్వాలని, అధికార యంత్రాంగం చొరవ చూపాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో పద్మమ్మ, మధు, సుభాష్, అంజయ్య, గాలయ్య, సరిత, వాహేదాబి, యాదమ్మ, మంజుల, రిజ్వాన, వీరన్న, కిష్టయ్య, గిరిజ, మహేందర్, శ్రీనివాస్, రాములు, నాగలక్ష్మి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి తిమింగలాలు?

**అశ్వారావుపేట ఏప్రిల్ 2 (95న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర బిందువైన కొత్తగూడెం సబ్ రిజిస్టర్ ఆఫీస్ అవినీతికి అడ్డాగా మారిందని అశ్వారావుపేట మండలంలోని కొంతమంది ప్రజలు
ఎందుకు ఆరోపణ చేస్తున్నారు
అశ్వారావుపేట దమ్మపేట మండలాలు ములకలపల్లి మరియు కొత్తగూడెం పాల్వంచ చుట్టుపక్కల మొత్తం ఏజెన్సీ ప్రాంతాలే అయినప్పటికీ కొత్తగూడెం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో పార్టిషన్ మరియు డోర్ నెంబర్ రిజిస్ట్రేషన్లు రోజుకు పదుల సంఖ్యలోనే నిర్వహిస్తున్నారని మరియు ఒక్కో రిజిస్ట్రేషన్ కు ఇరువై వేలు నుంచి నలభై వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినపడుతున్నాయి .ఈ డోర్ నెంబర్ మరియు పార్టిషన్ పై ఎందుకు సబ్ రిజిస్టర్ కి ఎందుకు అంత మక్కువ?
ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువగా అసైన్డ భూములకు మార్ట్ గేజ్ లోన్ మాత్రమే ఇస్తూ ఉంటారు కానీ ఇక్కడ గిరిజనేతరులు ఇంటి వగైరా వాటికి పార్టీషన్ మాత్రం చేయాలి కానీ ఇతరులకు పార్టిషన్ చేసే అధికారం లేదు కాబట్టి చాటుమాటున సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొంతమందితో కుమ్మక్కై ఈ పార్టీ సిద్ధాంతాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో పార్టీషన్ కు ఇరవై వెలు. నుండీ నలభై వెలు వరకు పార్టిషన్ డీడ్ కి సబ్ రిజిస్టర్ కు సమర్పించుకుంటున్నారని ఆ నోటా ఈ నోట వినికిడి. మామూలుగా ప్రభుత్వ అనుమతులతో కూడిన రిజిస్ట్రేషన్లు చేస్తే రిజిస్ట్రార్లకు రూపాయి కూడా లాభం ఉండదు ప్రభుత్వ చలనాలు తీసి రిజిస్ట్రేషన్ మాత్రమే చేస్తారు కానీ పార్టిషన్ మరియు డోర్ నెంబర్ రిజిస్ట్రేషన్ చేస్తే ఒక్కోదానికి గాను ఒక్కో రేటు ఫిక్ చేసి సబ్ రిజిస్టర్ జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు చాలానే వస్తున్న సబ్ రిజిస్టర్ మాత్రం ఎవరు ఏమనుకుంటే నాకేంటి నా దారి సపరేటు. అన్నట్లుగా సెలవకి ఒకరోజు ముందే ఈ పార్టిషన్ కి ప్లాన్ చేసుకొని సెలవుకు ముందు రోజే భారీగా డబ్బులు దండుకొని ఇంటికి వెళ్తున్నారని ఆరోపణలు అనేక రకాలుగా వినిపిస్తున్నాయి.
ఉన్నతాధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి



ఆడిటింగ్ అధికారులు ఎందుకు ఉన్నట్లు?
సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇటువంటి అక్రమ రిజిస్ట్రేషన్లు అక్రమ భూ బదలాయింపు ఇలాంటి జరుగుతుంటాయి కాబట్టి డాక్యుమెంట్లను ప్రత్యేకించి పరిశీలించడానికి వీరు ఉన్నది కానీ వీరు కాసులకు కక్కుర్తి పడ్డారు లేక రాజకీయ నాయకులకు తలవంచారు రిజిస్టర్ కార్యాలయం వైపు కన్నెత్తి చూసే పరిస్థితి కూడా కరువైపోయిందని స్థానికులు అంటున్నారు.
ఆడిటింగ్ అధికారులు సంవత్సర కాలంలో ఒక్కసారి కూడా రికార్డులు తనిఖీ చేయకపోవడం మరో విశేషంగానే చెప్పవచ్చు అంటే ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో ఎవరెవరికి ఎంతెంత ముట్ట చెప్పాలో అందరికీ ముట్ట చెబుతున్నారని అనుకోవాలి ఏజెన్సీ ప్రాంతాల్లో పార్టిషన్ మరియు డోర్ నెంబర్ రిజిస్ట్రేషన్ చేయవచ్చా చేయకూడదు గిరిజనేతరులు ఎవరి పేరు మీదైతే భూములు ఉంటాయో వారికి మాత్రమే హక్కులు ఉంటాయి కానీ ఆయన కొడుకు గాని కూతురు గాని ఎటువంటి భూ బదలాయింపు చేయకూడదు గిరిజనులు మాత్రమే భూ బదలాయింపు జరగాలంటే అనుమతితోనే చేయవలసి ఉంటుంది కానీ ఇక్కడ గిరిజన ఇతరులకు సైతం భూ బదలాయింపు చేయటం పరిపాటిగా మారిపోయిందని చెప్పవచ్చు. దీనికి సపరేట్ జీవో ఏమైనా ఉందా అని విలేకరి అడగగా ఉన్నాయి నా దగ్గర 32 ఏ 32 బి అనే జీవోలు ఉన్నాయని సబ్ రిజిస్ట్రార్ వేణుమాధవ్ స్వయంగా చెప్పటం మరో విశేషం
అశ్వరావుపేట పరిధిలో 1165 సర్వే నెంబరు ఈసీ లో ప్రభుత్వ భూముగానే చూపిస్తున్నప్పటికీ కొంతమంది అక్రమార్కులు 1165 సర్వే నంబర్ తో ఈ మధ్యకాలంలో పక్కా రిజిస్ట్రేషన్ చేయడం దానికి దాదాపు మూడు లక్షల రూపాయల వరకు చేతులు మారాయని ఆరోపణలు కూడా ఉన్నాయి అధికారులకు ముడుపులు కావాలంటే రాత్రి అయినా సరే ఆ దొంగ రిజిస్ట్రేషన్ చేయటానికి రాత్రి సుమారు 8:30 వరకు కూడా ఆఫీసును తెరిచే ఉంచుతున్నారు దానికి సహకరించిన అధికారులు కూడా నువ్వు చేశావు అని రిజిస్టర్ నువ్వు చేయమంటే చేశానని ఆ రోజున రిజిస్ట్రేషన్ చేసిన ఆ అధికారి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపితే కానీ నిజా నిజాలు బయటపడవు
అసలు చట్టాలు ఏం చెబుతున్నాయి.
సెక్షన్ 22-ఏ సబ్ సెక్షన్ (1) లోని క్లాజ్( ఏ) ప్రకారం అసైన్డ్ భూములలో షెడ్యూల్ ప్రాంతంలోని భూముల బదలాయింపు నిషిద్ధము క్లాజ్(బి) ప్రకారం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు బదిలీ చేస్తే అట్టి దస్తావేజులను రిజిస్ట్రేషన్ నిషిద్ధము.
పార్టిషన్ మరియు డోర్ నెంబర్ రిజిస్ట్రేషన్ ఎందుకు చేస్తున్నారు అంటే ప్రభుత్వ ఆదాయం కొంత వీరు జేబులు నింపు కునేందుకు మరికొంత అలా రిజిస్ట్రేషన్ చేసుకొని బ్యాంకులో ఇంటిని తనకా పెట్టి ఇంటిని కూడా వేలంలో వదిలేసుకున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు వారిని ప్రశ్నించగా వాళ్ళు అవినీతి మొత్తం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు తెలిసే ఈ తతంగం అంతా జరుగుతుందని తమకు గూడు లేకుండా చేసుకున్నామని కన్నీటీ. పరవంతమయ్యారు ఇటువంటి అధికారుల పై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సామాన్యులు కోరుకుంటున్నారు
సబ్ రిజిస్టర్ నువ్వు ఎవరిని అడగగా ఏమీ రాసుకుంటావో రాసుకో మాయ అయితే సస్పెండ్ చేస్తారు అంతేగా ప్రాణం అయితే తీయరుగా అని సమాధానం ఇచ్చినారు.

## అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన విధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు



**95 న్యూస్ ఏప్రిల్ 2 సంగారెడ్డి జిల్లా స్టాపర్ గోపాల్**
హత్నూర మండలం భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి గునుకుంట్ల కమలాకర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు ఉచితంగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాల్లో రేషన్ బియ్యం అందిస్తున్నాడు కరోనా కష్టకాలం నుంచి 5 కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా అదనంగా ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ ఒకరికి ఆరు కిలోల చొప్పున ఇస్తూ మొత్తం తామే ఇస్తున్నామని మంత్రుల చేత నిరాడంబరంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నట్టుగా ప్రజల్ని నమ్మించి మభ్య పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందని తీవ్రస్థాయిలో విమర్శించారు ఈ పథకం 2028 వరకు కొనసాగుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు

## రేషన్ బియ్యం పంపిణీలో సొమ్ము ఒకరిది సోకొకరిది లా ఉంది రాష్ట్ర ప్రభుత్వం తీరు: ఇచ్చేది చారేడు ప్రచారం బారేడు బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.





**ప్రతి రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి అని డిమాండ్**

**95 న్యూస్ ఏప్రిల్ 2 సంగారెడ్డి జిల్లా స్టాపర్ గోపాల్**
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపులో సన్న బియ్యం ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈరోజు భారతి నగర్ డివిజన్లోని బి హె ఇ ఎల్ యందు రేషన్ షాపు పరిశీలన చేశారు. రాష్ట్రంలో రేషన్ షాప్ లో ఇస్తున్న ప్రతి మనిషికి 6 కేజీలు ఇస్తున్న సందర్భంలో కేంద్రం వాటా 5కేజీ ల బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క కేజీ ఇస్తున్నారు అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది చారడు ప్రచారం బారెడుఅన్నట్టు ఉంది అని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకంలో ప్రతి రేషన్ దుకాణం వద్ద నరేంద్ర మోడీ చిత్రపటం ఉంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వన్ నేషన్ వన్ రేషన్ అని నినాదంతో ప్రజలందరికీ ఎక్కడైనా బియ్యం తీసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా గోదాముల్లో గోన సంచి బరువును కూడా కలిపి డీలర్లకు ఇవ్వడం జరుగుతుందని ఆ విధంగా ఇవ్వడం వల్ల ప్రతి రేషన్ డీలర్లు కేజీ నుండి రెండు కేజీల వరకు నష్టపోవాల్సి వస్తుందని దీనిని కూడా సరిచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొలుకూరు రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రవీణ్, పటాన్చెరు నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, వీరేష్, ఆనంద్, మరియు కార్యకర్తలు కృష్ణారెడ్డి, కృష్ణ మూర్తి చారి, యాదగిరి, రాజు రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు అధికారులు,సిబ్బంది పగడ్బందీగా వ్యవహరించాలి.

**డయల్100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ సమస్యలు పరిష్కరించాలి:జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్.,**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం రోజున మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ**




**రాజన్న సిరిసిల్ల 95 న్యూస్ 02 ఏప్రిల్ 2025**
మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా నమోద్కైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు,ఆస్తి నేరాలు, పోక్సో కేసులు,మిస్సింగ్ కేసులు, గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు,పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలు,నేరాల నియంత్రణకు కోసం పకడ్బందీగా వ్యవహారించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని ,పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు.పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న కేసులలో త్వరగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి నింధితులను అరెస్టు చేసి త్వరగా చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పగడ్బందీగా వ్యవహరించాలని,నేరాల చెదనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని అధికారులను ఆదేశించారు.
పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు.
రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన అనూషను అభినందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ....



**వనపర్తి 95 న్యూస్ ప్రతినిధి ఏప్రిల్3:**
పెద్దమందడి మండలం అనకాయపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల తండాకు చెందిన కబడ్డీ క్రీడాకారిణి ఇస్లావత్ అనూష ఇటీవల బీహార్ లో జరిగిన జాతీయస్థాయి కబ్బడి క్రీడ పోటీలకు ఎంపికైంది
ఈ సందర్భంగా బుధవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి క్రీడాకారిణి అనుషను శాలువాలతో,పుష్పగుచ్చంతో సన్మానించి అభినందించారు.
మారుమూల ప్రాంతం పిల్లిగుండ్ల తండకు చెందిన రెడ్యా నాయక్ జ్యోతిల కూతురు అనూష క్రీడల పై ఉన్న మక్కువతో కఠోర సాధన చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గ్రామీణ స్థాయి విద్యార్థులకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారిస్తే జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును పొందవచ్చునని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ భారతి ఆంజనేయులు నాయక్, వెంకటేష్ నాయక్, గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు

# ముషీరాబాద్ సర్కిల్ 15 అడిక్మెట్లో అక్రమ సెల్లర్లు..!




- గుతేదార్ గా మారిన రాజకీయ నేతలు..?
-పర్మిషన్ ఇచ్చేది అతడే నిర్మింప చేసేది కూడా అతడే..
- ప్రభుత్వం నిషేధించిన ఆగని అక్రమ సెల్లార్ జోరు.!
- ప్రేక్షక పాత్రలు జిహెచ్ఎంసి అధికారులు.
- అసలు దీని వెనకాల ఉన్నది ఎవరు...?

**అడిక్మెట్ (95న్యూస్ ):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలను నిర్మూలించడంలో ముషీరాబాద్ సర్కిల్ 15 అధికారులు పూర్తిగా విఫలమయ్యారు.

ముషీరాబాద్ సర్కిల్ 15 టౌన్ ప్లానింగ్ లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు కొలువు తీరుతున్నాయి. అడిక్మెట్ రాంనగర్ ప్రధాన రహదారిపై పక్కింటి నెంబర్ 1-9-2/2/A/1 మరియు విద్యానగర్ మెయిన్ రోడ్ లో పక్కింటి నెంబర్ 1-9-652/1 TO 10,ఈ ఒక్క అక్రమ సెల్లర్లు నిర్మాణం మనం చూడవచ్చు . ఒక పక్కన నాలా పారుతున్న ఆ అక్రమదారుడు సెల్లార్ వేసి వాటి పైన నిర్మాణం కొనసాగించారు . మరో పక్కన ప్రధాన రహదారి అని చూడకుండా చాలీచాలని జాగాలో అక్రమ సెల్లార్తో వేసి దానిపై నిర్మాణం కొనసాగిస్తున్నాను మరో అక్రమ దారుడు. ఈ అవినీతి పనిని పట్టించుకునే నాథుడే లేకపోయాడు. ఇంత భారీ అక్రమానికి కారణం రాజకీయ అండ స్థానిక కార్పొరేటర్ ఒక్క నాయకుల సపోర్ట్ తో నిర్మిస్తున్నారని తేటతెలమైంది. పర్మిషన్ ఇచ్చేది వారి నిర్మాణం చేసేది వారే అని తేటతెల్లమవుతుంది. జిహెచ్ఎంసి అధికారులు ఉన్నా లేనట్టుగా భావిస్తూ పర్మిషన్ గురించి ప్రశ్నించగా చోటే సార్ మరియు అతని చెంచాల పేర్లు చెబుతూ ప్రజలను భయాందోళనలు గురి చేస్తున్నారు. ప్రభుత్వం నిషేధించిన సెల్లర్లు వారికి ఏమీ పట్టనట్టుగా మీకు కావాల్సినంత తోడుకోండి నిర్మించుకోండి అంటున్నారు రాజకీయ నాయకులు. ఇంత జరుగుతున్న పైనున్న జిహెచ్ఎంసి అధికారులకు ఈ విషయం తెలియదా..? కింది స్థాయి ఉద్యోగులు చైర్మన్లు ఇలాంటి అక్రమాలపై ప్రశ్నించారా ఆ పైనున్న అధికారులు సెక్షన్ ఆఫీసర్లు మరియు ఏసిపి దృష్టికి తీసుకెళ్ళరా...! అసలేం జరుగుతుంది ముషీరాబాద్ సర్కిల్ 15 అడిగ్మెట్లు లో. ఇలాంటి విషయంలో డిసి రామాంజనేయులు గారు తక్షణమే తెలియజేసుకొని ఈ ఒక్క అక్రమ నిర్మాణాలు వెంటనే డెమోషన్ ఆర్డర్స్ పాస్ చేయాలని స్థానిక ప్రజలు మరియు నేతలు కోరుకుంటున్నారు.ఎటువైపు చూసినా ఏ డివిజన్లో చూసినా అక్రమ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా కుప్పలు తెప్పలుగా కనిపిస్తున్నాయి. ఇంత భారీ స్థాయిలో అవినీతి జరుగుతున్నా కూడా ఉన్నతాధికారులు, అవినీతి నిరోధించే శాఖ కూడా దీనిపై మౌనం వహిస్తోంది అంటే.. దీని వెనక ఉన్న తాత్పర్యం సాధారణ ప్రజలకు అర్థం కాని పరిస్థితుల్లో ఉంది . నిజానికి ప్రతి నిర్మాణం వద్ద నిర్మాణం చేపట్టేందుకు ముందు తీసుకున్న అనుమతుల పత్రాలను సంబంధిత నిర్మాణాల వద్ద ప్రదర్శించాలి. కానీ ఇలా ప్రదర్శిస్తే అక్రమ నిర్మాణాలకు చెక్ పడుతుందనే భయంతో యజమానులు నిర్మాణాల వద్ద పర్మిషన్ పత్రాలను కూడా ప్రదర్శించడం లేదు. దీనిపై కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు సాగుతూ ప్రభుత్వాదాయానికి భారీ మొత్తంలో గండి పడుతున్నా కూడా విజిలెన్స్ శాఖ కూడా వీటిపైన దృష్టి సారించకపోవడం వెనక భారీ కుట్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి శాఖకు నెలవారి మామూళ్లు అందుతున్న కారణంగానే.. ఏ శాఖ కూడా ఇలాంటి అవినీతి అధికారులపై స్పందించడం లేదని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం అక్రమ నిర్మాణాలే కాకుండా ఎప్పుడో కట్టిన ఇళ్ళకి కూడా నూతన అనుమతులు విచ్చలవిడిగా ఇస్తున్నారని ముషీరాబాద్ టౌన్ ప్లానింగ్ సర్కిల్ 15 అధికారులపై ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇప్పటికైనా ముషీరాబాద్ టౌన్ ప్లానింగ్ సర్కిల్ 15 అధికారులు కళ్ళు తెరిచి ఇలాంటి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించకుండా వాటిపై తక్షణమే యాక్షన్ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.







# సన్న బియ్యం సంబరం. .

**సంపన్నుడికి,సామాన్యుడికి సమాన సన్న బువ్వ .....**

**వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి ....**

**సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం ....**

**దేశ వ్యాప్తంగా,తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం**

**ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ**

**సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన, శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ....**

**వనపర్తి 95 న్యూస్ ప్రతినిధి ఏప్రిల్3:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్నబియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. బుధవారం వనపర్తి నియోజకవర్గంలోని ఖిల్లా ఘణపురం,పెద్దమందడి, వనపర్తి మండల కేంద్రాలలోని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రభుత్వానికి రూ 5173 కోట్ల రూపాయలు అదనంగా భారం పడుతుందని అయినా నిరుపేదలు సైతం సన్న బియ్యంతో భోజనం చేయాలన్న సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తిలో 324 రేషన్ దుకాణాలకు సంబంధించి ప్రతినెల 3309 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి 1,59353 తెల్ల రేషన్ కార్డు ధరలకు ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున 5,22,363 మందికి ఈ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న మని ఎమ్మెల్యే వివరించారు. గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని, అక్రమ రవాణా జరిగేదని నేడు సన్న బియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాల

## కాంగ్రెస్ నియంతృత్వపాలనకు పరాకాష్ట




BJP మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ

రాజన్న సిరిసిల్ల 95 న్యూస్ 02 ఏప్రిల్ 2025

HCU భూముల రక్షణ కోసం చేస్తున్న పోరాటానికి, HCU విద్యార్థి విద్యార్థినులకి మద్దతుగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (HCU) పరిసర ప్రాంతాల్లో వందలాది చెట్లు నరికివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు BJP మహిళా మోర్చా ఆధ్వర్యంలో భాగంగా నిర్వహిస్తున్న పోరాటంలో పాల్గొన్న రాజన్న సిరిసిల్లా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, జిల్లా జనరల్ సెక్రటరీ కర్నే హరీష, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు వేముల వైశాలి మరియు ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షురాలు దాసరి పూర్ణిమలను హైదరాబాద్ సెక్రటేరియట్ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి సెక్రటేరియట్ దగ్గరలో ఉన్న రాంగోపాల్రావుపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిదర్శనం అని చెట్లు నరికేస్తూ, పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రశ్నించేవారిని అక్రమంగా అరెస్టు చేస్తున్న కాంగ్రెస్ వైఖరి ఎమర్జెన్సీ చీకటి రోజులని గుర్తు చేస్తుంది అన్నారు.

## దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం..

**పేదవాడి ఆకలికి ఆత్మ గౌరవ పోషకం..**

**పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం సరఫరా..**

**ఒక వ్యక్తికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి పట్టణంలోని గ్యాస్ గోదాం వద్ద గల సుభాష్ నగర్ లో ప్రభుత్వం చేపట్టిన రేష కార్డుదారులకు బుధవారం రోజున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్ట కోయ శ్రీహర్ష గారితో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుం విజయరమణ రావు..

అనంతరం

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు దేశంలో మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని చౌక ధరల దుకాణం వద్ద గ్రామ ప్రజలకు పంపిణీ చేసిన గౌరవ పెద్దప శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..

పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుంద ఎమ్మెల్యే విజయరమణ రావు గారు తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్ల కార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంద వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు 500 రూపాయ బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని గౌరవ ఎమ్మెల్యే గార పేర్కొన్నారు.

కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపి చేస్తున్నామని పెద్దపల్లి నియోజకవర్గంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, దీనికీ అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ గారితో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు గారు స్పష్ట చేశారు.

పెద్దపల్లి నియోజకవర్గంలో సన్న రకం బియ్యం రేషన్ షాప్ లో వద్ద అందుబాటుల ఉంచామని, పేదలకు అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉందని తెలిపారు పెద్దపల్లి జిల్లాలో అధిక సంఖ్యలో సన్న రకం ధాన్యం పండటంతో మన జిల్లా అవసరాల తీరడంతో పాటు ఆసిఫాబాద్ జిల్లాకు కూడా ఎగుమతి చేశామని తెలిపారు.

దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొని ఉగాది పండుగ నుంచి పేదలకు సన్న బియ్యం రేష ద్వారా సరఫరా చేస్తున్నారని అన్నారు.

పెద్దపల్లి నియోజకవర్గంలో 55 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా కార్యక్రమ జరుగుతుందని, అవసరమైన పరిస్థితులు ఉంటే అదనపు షాపులు పెంచేందుకు చర్యల తీసుకుంటామని అన్నారు.

గతంలో ప్రజలకు రేషన్ ద్వారా దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా చేశారని, దీని వల్ల చాల వరకు రీసైక్లింగ్ జరిగిందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే సంవత్సరానికి 2 వేల 70 కోట్లు భరిస్తూ పేదల కోసం సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. మహిళలక ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యా సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

రైతులకు 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామ అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 59 కోట్ల 62 లక్షల రూపాయలను రైతు ఖాతాలల బోనస్ క్రింద జమ చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గారు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికా బి.గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్ , సంబంధి అధికారులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్,

**బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడినారు**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి అప్పగించి, తమ నేతలు ఢిల్లీ వెళ్లి రాచకార్యం నడుపుతున్నారు.

రాష్ట్రంలో విద్యార్థులను, ఉద్యమకారులను, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను యథేచ్ఛగా అరెస్టు చేస్తున్నారు.

నిన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై లాఠీచార్జ్, ప్రతిపక్ష ఎమ్మెల్యేల అరెస్టులు జరిగాయి. అయితే, కాంగ్రెస్ మంత్రులు మాత్రం 400 ఎకరాల భూముల అమ్మకంపై చర్చించుకుంటూ ఆనందంగా, సరదాగా గడిపారు.

బీసీ రిజర్వేషన్లపై మరోసారి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ నేతలు ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారు.

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ "కామారెడ్డి డిక్లరేషన్" ఇచ్చింది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతామని హామీ ఇచ్చి, అమలు చేయలేదు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బీసీలను అనేక రకాలుగా మోసం చేసినది కాంగ్రెస్ పార్టీ.

1952లో తెలంగాణలో 102 శాసనసభ స్థానాల్లో బీసీలకు కేవలం 9 సీట్లు మాత్రమే ఇచ్చారు. అప్పట్లో కూడా అధికారంలో కాంగ్రెస్ పార్టీయే ఉంది.

2023లో 119 అసెంబ్లీ స్థానాల్లో బీసీల ప్రాతినిధ్యం కేవలం 19 మంది మాత్రమే.

బీఆర్ఎస్ పార్టీ 2014లో 20 బీసీ అభ్యర్థులకు, 2018లో 22 మందికి మాత్రమే టిక్కెట్లు ఇచ్చింది.

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే బీసీలకు మోసం చేశాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు.

కాంగ్రెస్ 2022లో "ఉదయ్ పూర్ డిక్లరేషన్"లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి 2 అసెంబ్లీ సీట్లు బీసీలకు ఇస్తామని హామీ ఇచ్చింది.

కానీ 2023 ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు కేవలం 22 టిక్కెట్లు మాత్రమే ఇచ్చారు. అసలు 34 సీట్లు రావాల్సింది. ఇవి కూడా ముస్లిం ప్రాధాన్యత ఉన్న పాతబస్తీ ప్రాంతాల్లోనే ఇచ్చారు.

ఏఐసీసీ తీర్మానాన్ని ఉల్లంఘించింది రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీయే.

6 గ్యారంటీలు అమలు చేయకుండా, ప్రజలను మోసం చేస్తోంది.

అసెంబ్లీ ఎన్నికల ముందు 42% రిజర్వేషన్లు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు అమలు చేయడం లేదు?

బీసీల కోసం ప్రాణమిస్తానన్న రేవంత్ రెడ్డి తన మంత్రివర్గంలో కేవలం ఇద్దరికి మాత్రమే అవకాశం కల్పించారు.

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు ఢిల్లీలో ధర్నాలు చేస్తూ నాటకాలు ఆడుతోంది.

9వ షెడ్యూల్ పేరుతో కాంగ్రెస్ మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తోంది.

శాస్త్రీయంగా తెలంగాణలో బీసీల జనాభా 51% అయినా, 46% మాత్రమేనని తక్కువగా చూపించారు.

బీసీ జాబితాలో 10% ముస్లింలను చేర్చేందుకు కుట్రపన్నినది కాంగ్రెస్ పార్టీ.

ముస్లిం ఓటుబ్యాంకు రాజకీయం కోసం బీసీలను తాకట్టుపెడుతున్నారు.

6 గ్యారంటీలు అమలు చేయకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది కాంగ్రెస్ పార్టీ.

తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని తెలిసీ కూడా గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట వాగ్దానం చేసింది.

తన జీవితం బీసీలకు అంకితమంటూ గొప్పగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గంలో కేవలం ఇద్దరు బీసీలకే అవకాశం కల్పించారు

బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ మొహం పెట్టుకుని ఢిల్లీలో బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నా చేస్తోంది..? కేవలం బీసీలను మోసం చేయడానికి మాత్రమే.

కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో రూ. 11 వేల కోట్లు పెట్టింది. మరి అందులో ఎన్ని నిధులు కేటాయింపులు జరిగాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి.

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు ఢిల్లీలో ధర్నాలు చేస్తూ నాటకాలు ఆడుతోంది.

9వ షెడ్యూల్ పేరుతో కాంగ్రెస్ మళ్లీ బీసీలను మోసం చేయాలని చూస్తోంది.

శాస్త్రీయంగా తెలంగాణలో బీసీల జనాభా 51% అయినా, 46% మాత్రమేనని తక్కువగా చూపించారు.

బీసీ జాబితాలో 10% ముస్లింలను చేర్చే కుట్రపన్నింది కాంగ్రెస్ పార్టీ.

ముస్లిం ఓటుబ్యాంకు రాజకీయం కోసం బీసీలను తాకట్టుపెడుతున్నారు.

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీలకు ఈ న్యాయం చేయగలరా?

రాష్ట్ర ప్రభుత్వమే 42% రిజర్వేషన్లను అమలు చేయగలదు. దీనికి 9వ షెడ్యూల్ అవసరం లేదు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలకే బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం ఉంది.

కులగణన శాస్త్రీయ పద్ధతిలో పూర్తయిందని చెప్పిన కాంగ్రెస్, 42% రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వడం లేదు?

స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి అధికారం ఉంది.

బీసీల్లో ముస్లింలను కలిపేందుకు తెలంగాణ ఏమైనా ప్రయోగశాలనా..? రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి.

రేవంత్ రెడ్డికి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. బీసీ జాబితాలో ముస్లింలకు సంబంధం లేకుండా 42 శాతం బీసీలకే రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించగలరా..?

9వ షెడ్యూల్ కు సంబంధం లేకుండా... స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంది. ఆ విషయం తెలిసీ కూడా 9వ షెడ్యూల్ ను అడ్డుపెట్టుకుంటోంది.

రాజ్యాంగంలో రాష్ట్రాలకు కొన్ని ప్రత్యేకమైన అధికారాలు ఉన్నాయి. ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16(4) ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా ఇతర సామాజిక వర్గాలకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తే.. వారికి సరైన ఆధారాలతో జనాభా లెక్కలతో శాస్త్రీయమైన పద్ధతిలో గుర్తించి రిజర్వేషన్లు ఇవ్వొచ్చని పేర్కొంది.

మరి, కులగణన ప్రకారం శాస్త్రీయంగా అన్ని వివరాలు ఉన్నాయని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయడం లేదు..?

ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నాయి.

1973వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఆర్టికల్ 243 (%ూ%) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల రిజర్వేషన్ల వివాదాలను న్యాయస్థానాల్లో సవాలు చేయకూడదనే నిబంధనను చేర్చారు.

మరి దీన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు మర్చిపోయింది..? కేంద్రంపై నెపం నెట్టాలని ప్రయత్నం చేయడమానికి మాత్రమే.

9వ షెడ్యూల్డ్ లో చేర్చడం, రాజ్యాంగ సవరణ, ఢిల్లీ దండయాత్ర అనే కొత్త పల్లవి ఎత్తుకుని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

కొత్త ఎత్తుగడలతో బీసీలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ.. 9వ షెడ్యూల్ అని చెప్పడమే.. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకూడదని, సాగదీసే వ్యవహారం.

బీసీ రిజర్వేషన్లు 50% మించకుండా ఉండాలని చెప్పిన ఇందిరా సహానీ కేసు (1992)లో సుప్రీం తీర్పు విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎందుకు మరిచిపోయింది?

మరి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టు తీర్పు విషయంలో మరోసారి అప్పీల్ కు వెళ్లలేదు..? న్యాయం కోసం పిటిషన్ వేయలేదు..?

కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదు.

బీసీ రిజర్వేషన్ల అమలు అంశాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చినప్పటికీ ఇది అమలుకు నోచుకోదు.

1973 తర్వాత 9వ షెడ్యూల్ లో చేర్చిన వాటిపై సుప్రీంకోర్టుకు న్యాయసమీక్ష చేసే అధికారం ఉందని కోర్టు తెలిపింది.

9వ షెడ్యూల్ ను చూపించి, ఢిల్లీలో బీసీ గర్జన పేరిట కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టేలా, బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తోంది.

జిత్ నా ఆవాదీ, ఉత్ నా భాగీదారీ" అంటూ రాహుల్ గాంధీ నినాదాలు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి కూడా ఇదే మాట్లాడుతున్నడు. మరి ఆ నినాదం ప్రకారం మీరు 42 శాతమే బీసీలకు రిజర్వేషన్లు అని ఎందుకు చెబుతున్నట్లు..? ఎంతవరకు వీలుంటే అంతమేరకు రిజర్వేషన్లు పెంచవచ్చు కదా..!

టీడీపీ కి ఆగస్టు నెల గండం ఉండేది.. రేవంత్ రెడ్డి కి మే నెల గండం ఉంది. అందుకే రేవంత్ రెడ్డి 41 సార్లు ఢిల్లీ వెళ్లాడు.

బీసీ గర్జన పేరిట ఢిల్లీకి వెళ్లి, తన పదవి కాపాడుకునేందుకు కాంగ్రెస్ అధిష్టాన్ని బతిమిలాడుకునేందుకే వెళ్లినట్లు అనుమానం కలుగుతోంది.

బీసీలకు ఏనాడు మేలు చేయని కాంగ్రెస్ పార్టీని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు.

రాహుల్ గాంధీ కేంద్రంలో.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బీసీ ద్రోహులు.

కాంగ్రెస్ పార్టీ బీసీ జాబితాలో 10 శాతం ముస్లింలను చేర్చి గంపగుత్తగా బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తోంది.

కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా తమ చిత్తశుద్ధిని

## చివరి ఆయకట్టు సాగు నీరు చేరేలా చర్యలు- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఎస్సారెస్పీ కాల్వలను తనిఖీ చేసి పర్యటించిన జిల్లా కలెక్టర్**



చివరి ఆయకట్టు వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్, పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.

పెద్దపల్లి మండలం రంగాపూర్ 43.5 కిమీ వద్ద ఎస్సారెస్పీ డీ 83 కాలువ ను , కమా పూర్ మండలం గుండారం వద్ద ఆర్.ఎస్.బీ కెనాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు చివరి విడత నీటి విడుదల జరుగుతున్నందున ఎక్కడ పోలాలు ఎండిపోకుండా జాగ్ర వహించాలని అన్నారు. కాల్వలో సిల్ట్ తొలగింపు, చిన్న చిన్న మరమ్మత్తులకు ప్రతిపాదనల అందిస్తే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు .

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎస్. ఈ. సత్య రాజ్ చంద్ర, జిల్లా నీటి పారుద శాఖ అధికారి కే .శ్రీనివాస్,ఈ.ఈ . మంథని బలరామయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన శంకర్...

బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ గా చీల శంకర్ పదవి భాద్యతలు స్వీకరించారు. ఏఎంసీ చైర్ పర్సన్ గా ఉన్న అంకు సంధ్య దాముకు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఏఎంసీ వైస్ చైర్మన్ గా ఉన్న శంకర్ బుధవారం పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఇంచార్జి చైర్మన్ గా భాద్యతలు చేపట్టారు. నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఇంచార్జి చైర్మన్ శంకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి భాద్యతలు అప్పజెప్పిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ ఆవరణలో



ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల కోసం ఉచితంగా అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పాషా, నాగేశ్వర్ రావు, బ్లాక్ కాంగ్రెస్




నియోజకవర్గం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాము, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
2

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టు సిగ్గుచేటు

**- అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చెయ్యాలి.**

**- ఏఐఎస్ఎఫ్ ఖమ్మం రూరల్ కార్యదర్శి బూర.మనోజ్**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం కు వ్యతిరేకంగా ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో భూముల వేలాన్ని నిలిపివేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు జేసీబీని అడ్డుకుంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళన చేస్తున్న విద్యార్థులను అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్య అని అరెస్టులు చేసిన విద్యార్థి నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం రూరల్ కార్యదర్శి బూర. మనోజ్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసేందుకు సిద్ధమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుంది.



హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎరగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వాల నుండి ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితిలను గమనించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలలకు అవసరమైన భూములు చేజారిపోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీ ఉనికికి ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది. కెసిఆర్ ను తరిపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ఇలాంటి నియంతృత్వ విధానాలను కొనసాగించి విద్యార్థులని అని కూడా చూడకుండా పోలీసులతో దుశ్చర్యాలను కొనసాగిస్తుంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును అఖిల భారత విద్యార్థి సమైక్య తీవ్రంగా ఖండిస్తుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులు వెనకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి. లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని మనోజ్ హెచ్చరిస్తున్నామని అన్నారు.
1

# సన్న బియ్యం పంపిణీ నిర్ణయం చారిత్రాత్మకం

ఎప్పుడైనా పేదల పక్ష్యాన నిలిచే పార్టీ కాంగ్రెస్ మాత్రయే అని, రేషన్ షాపులు ద్వారా పేదలకు సన్నబియ్యం అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలములోని ప్రొద్దుటూరు, చింతకాని గ్రామములలో సన్నుబియ్యం పంపిణీ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని ప్రజలు సంతోషముగా ఉన్నారని చింతకాని మండల తహసీల్దార్, అన్నారు మండలంలోని చింతకాని గ్రామం మరియు ప్రొద్దుటూరు,వందనం, రేషన్ షాపుల వద్ద సన్నబియ్యం పధకాన్ని ప్రారంభించన చింతకాని మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, ఈ కార్యక్రమములో మండల పార్టి అద్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు చింతకాని మండల సహకార సంఘం చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి కాంగ్రెస్











నాయకులు చింతకాని సహకార సంఘం డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు పార్టీ అదికార ప్రతినిది కూరపాటి కిషోర్ ఆధ్వర్యంలో పలువురు చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ నాణ్యతలోపం కారణంగా రేషన్ బియ్యాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోలేకపోతున్నారన్న విష యాన్ని గ్రహించి సన్నబియ్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రతి నిరుపేదకు ఆనందదాయకం అని అన్నారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు పేదవాడి కడుపు నింపే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింతకాని తహసిలాదార్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ఖమ్మం, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, పార్టీ మండల మహిళా అద్యక్షురాలు తోటకూరి ప్రగతి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ (ఆర్కె) మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ నాయకులు,లబ్దిదారులు తదితరలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం: సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణింధర్

**- ప్రస్తుత పరిస్థితులలో సైబర్ నేరాలపై మరింత అప్రమత్తంగా వుండాలని**

**- సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ అన్నారు**

బుధవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ...నకిలీ యాప్ ల ద్వారా డబ్బు, డేటా దోచుకుంటారని అన్నారు. బెట్టింగ్ గేము ముందుగానే ప్రణాళికాబద్ధంగా అమలు చేసి యూజర్ల గెలుపును ప్రోత్సాహిస్తారు, డబ్బు గెలిచినప్పటికీ ఉపసంహరించుకోవడానికి అనుమతించని మోసపూరిత నియమాలను విధించి, డబ్బు విత్ డ్రా చేసుకోలేకుండా చేస్తారని పెర్కొన్నారు. వాట్సాప్ , ఇన్స్టాగ్రామ్, ఇమెయిల్ మరియు ఫేస్ బుక్ నకిలీ



ఖాతాలు సృష్టించి, వాటి ద్వారా టిక్కెట్లు ఆఫర్ లో తక్కువకే యిస్తున్నట్లు నమ్మిస్తారు. ముందుగా కొంత డబ్బు తీసుకుని, ఇంకా కొంతమొత్తం కడితేనే టికెట్స్ ఇస్తాము లేకుంటే లేదని, చివరికి బ్లాక్ మేల్ చేస్తారని అన్నారు. నేరస్తులు మీ బాస్, CEO లేదా సహొద్యోగిలా నటించి, అత్యవసరంగా డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడిచేయడం లేదా సున్నితమైన కంపెనీ సమాచారం పొందేందుకు ప్రయత్నించడం. బ్యాంక్/ఆర్థిక సంస్థ మోసం - బ్యాంక్ ప్రతినిధిగా వ్యవహరించి, ఖాతా వివరాలు, OTP లు లేదా ఇతర ఆర్థిక సమాచారం దొంగిలించేందుకు ప్రయత్నిస్తారు. ప్రభుత్వ ఏజెన్సీ నకిలీకరణ - ఆదాయ పన్ను శాఖ, పోలీస్ లేదా ఇతర అధికార సంస్థల ప్రతినిధిగా నటించి, జరిమానాలు లేదా ఇతర ఆర్థిక లావాదేవీల పేరుతో మోసం చేస్తారు. ప్రసిద్ధ వ్యక్తులు లేదా సోషల్ మీడియా ప్రభావకులు ప్రమోట్ చేస్తున్నారని గుడ్డిగా నమ్మకుండా వారు చెప్పే ప్రకటనలను పరిశీలించి, బెట్టింగ్ ఆఫ్, మరియు ఆన్లైన్ బెట్టింగ్ విషయాలలోజాగ్రత్త వహించాలని సూచించారు. ఎల్లప్పుడు అధికారికమైన వెబ్సైట్లు లేదా అప్లికేషన్ల ద్వారా మాత్రమే టికెట్లు కొనుగోలు

# నిజామాబాదులో ఘనంగా డిసిసిబి బ్యాంక్ సంబరాలు



సహకార సంఘాల బ్యాంకుల ద్వారా ఆర్థిక సంవత్సరం సాధించిన ప్రగతి రుణాల చెల్లింపులో ఆశాజనక ఫలితాలు వచ్చినందుకు మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా సహకార బ్యాంకులో డిసిసిబి డైరెక్టర్లను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ బీర్కూర్, నస్రుల్లాబాద్, బాన్సువాడ సహకార బ్యాంకుల పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. సహకార సంఘాలు బలోపేతం కావాలంటే రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే సహకార బ్యాంకులో మరింత అభివృద్ధిలోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి నాగభూషణం, డైరెక్టర్లు సాయిరాం, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలో సమస్యల పరిష్కారానికి అధికారులను సంప్రదించాలి...

**- మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ..**

బోధన్ పురపాలక పరిధిలోని మీ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ, మంచి నీటి సరఫరా, వీధి విద్యుత్ దీపముల నిర్వహణ మొదలగు సమస్యలను అధికారులకు సమాచారం అందించి పరిష్కరించుకోవాలని మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పట్టణ ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ (సానిటేషన్) సానిటరీ ఇన్స్పెక్టర్ (ఇంచార్జి) గణేష్ (77940 28429), మంచి నీటి సరఫరా మునిసిపల్ ఇంజనీర్ యోగేష్ (96426 25386), అసిస్టెంట్ ఇంజనీర్ ముఖయ్యార్ (81211 96885), వీధి విద్యుత్ దీపముల కొరకు మున్సిపల్ ఇంజనీర్ యోగేష్, (96426 25386), అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ (83286 61191), ఆస్తి పన్ను,మంచి నీటి కుళాయి, ఇతర చార్జీల కొరకు ఇంచార్జి రెవెన్యూ అధికారి శ్రీనివాస్(94408 29232), మెప్మా (మహిళా సంఘాల నిర్వహణ) శ్రీనివాస్, టీఎంసీ (94402 66800)లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

# బోధన్ లో 108 ఈఎంటీ దినోత్సవ వేడుకలు...





ఈఎంఆర్ఐ గీన్ హెల్త్ సర్వీస్ సంస్థలో పనిచేస్తున్న 108 సిబ్బంది బుధవారం ఈఎంటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏటా ఏప్రిల్ 2న 108 సంస్థలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ సిబ్బంది అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈఎంటీ డే ను జరుపుకుంటారు. వేడుకలలో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా పిఎం వసంత్ సమక్షంలో 108 సిబ్బంది కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీఎం వసంత్ ఈఎంటీ లు అందిస్తున్న సేవలను కొనియాడారు. అలాగే సిబ్బంది నిబద్ధతతో పనిచేసి, ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచిస్తూ సిబ్బందికి ఈఎంటీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉద్యోగ విరమణ మహోత్సవంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి



బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన మాసాని సంతోష్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని, విశ్రాంత జీవితంలో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలన్నారు ఈ సందర్భంగా చిన్నారుల నృత్యాలు అలరించాయి..ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూనెకర్ సంతోష్, రామకృష్ణ సంతోష్, శ్రీకాంత్ రెడ్డి, రంగమ్మ, శ్రీలత కుటుంబ సభ్యులు విక్రమ్, శ్రావణి, విక్రాంతి శ్రీనాథ్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

**- అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై చర్యలు**
**- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**
**- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 2025 ఏప్రిల్ 1 నుండి మే 1వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందన్నారు. (భారతియ న్యాయ సంహిత) బీఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు..రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (a )నుండి (f ) మరియు 22 (2) (a) & ( ఎ), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 No IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-04-2025 ఉదయం 6:00 నుండి 01-05- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలనీ, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతి,

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని పాపన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా వర్ధంతి జరుపుకోవడం జరిగింది.ఇట్టి కార్య క్రమానికి,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు, దేసిని కోటి, బొంగొని వీరన్న, పొన్నగంటి మల్లయ్య, పుదరి శివ రేణుక,హాజరు అయి నివాలు అర్పించినారు.ఈ సందర్భంగా,అరెల్లి మల్లగౌడ్....గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ...దళిత బహుజన విప్లవ వీరుడు మొగలు పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల అశ జ్యోతి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన బడుగు బలహీన వర్గాల ప్రజలను కలుపుకొని గౌడ కులస్తులు విజయవంతం చేయాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని హుజురాబాద్ రోడ్, మడిపల్లి క్రాస్ వద్ద గల పాపన్న విగ్రహానికి పూలమాలవేసి, 315 వర్ధంతి కార్యక్రమానికి జిల్లాలోని గౌడ సోదరులు హాజరుకావాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అరెల్లి మల్లగౌడ్ గౌడ్. కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపురి రాజు గౌడ్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రా లలోని గ్రామాలలో పట్టణాలలో వాడ వాడల పాపన్న విగ్రహాలు ఉన్నచోట విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి 315 వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేసి పాపన్న పోరాట చరిత్రను ప్రజలందరికీ వివరించి బీసీ లకు రాజ్యాధికారం వచ్చేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.



2

## సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమైన గండి రంజిత్ కుమార్ గౌడ్ ను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు.





సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తాడిచెట్టు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రణవ్ బాబుకు విన్నవించారు.గత ప్రభుత్వం విఫలమైంది కాబట్టి ఈ ప్రభుత్వమైనా పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషియాలో గీత కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులు తెలంగాణ రాష్ట్రంలో తాడిచెట్టు ప్రమాదంలో చనిపోయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు కూడా ఆ కుటుంబాలకు ఎక్స్గ్రేషియా రాకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వంతో మాట్లాడి బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా అందే విధంగా కృషి చేయాలని ప్రణవ్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దేశినీ కోటి ,మార్కెట్ డైరెక్టర్ గడ్డం దీక్షిత్ గౌడ్ లు ఉన్నారు.

3

## నేడు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొననున్న దుద్దిల్ల శ్రీను బాబు

రామగిరి రామగిరి మండలంలోని రత్నాపూర్ (బేగంపేట x రోడ్డు) గ్రామానికి చెందిన మిత్రులు యూత్ కాంగ్రెస్ నాయకులు బండారి శివ, గిరవేన ప్రవీణ్, పాశం సాయి ల నూతన వాణి సోడా ఫ్యాక్టరీ ప్రారంభించడానికి విచ్చేస్తున్న యువ నాయకులు,శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు, తదితరులు




# సందేలా కుటుంబాన్ని పరమర్శించిన కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఐఎన్టియుసి ఆర్జి-3 బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్ నానమ్మ సందెల కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం వారి నివాసం రామగిరి మండలం బేగంపేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ మంథని డివిజన్ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ముస్త్యల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, కొరకప్పుల తులసిరామ్ గౌడ్, మాదాసి శ్రీనివాస్, తీగల రాయమల్లు, మోహన్,సందేలా పోచమల్లు, కాసార్ల స్వామి, చింతం మహేందర్, సందెల కృష్ణమూర్తి, సందెల శ్రీనివాస్, సందెల రమేష్, రామినేని తిరుపతి, రామినేని రవి, శ్రీధర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకామ్రేశ్వరాస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్



రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ భక్తి శ్రద్ధలతో శ్రీ కామాక్షి దేవి (శ్రీ మహమ్మాయిదేవి) ఏకామ్రేశ్వరాస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కావాల్సిన అన్ని వసతులను అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. శ్రీ కామాక్షి దేవి కళ్యాణ మహోత్సవం భక్తులందరికీ ఒక పవిత్రమైన వేడుకగా నిలుస్తుందని, ఈ మహోత్సవంలో పాల్గొనడం తమకు ఎంతో ఆనందదాయకమని వారు తెలిపారు. కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, నిర్వాహకులు చేపట్టిన చర్యలను వారు ప్రశంసించారు. భక్తులకు తగిన వసతులు కల్పించేందుకు తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని వారు పేర్కొన్నారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మారుమోగింది. వేలాది మంది భక్తులు హాజరై దివ్యమైన క్షణాలను అనుభవించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు మనాలి ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.


## పేదవారి ఆకలికి ఆత్మగౌరవ పోషకం సన్నబియ్యం పథకం -

**- బుడిగె శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు**

జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం చౌక ధరల దుకాణం వద్ద ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, కరీంనగర్ జిల్లా మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కీ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు చిత్ర పటాలకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, పాలాభిషేకం చేసి పేద ప్రజల పక్షాన మరియు యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరే అన్న దశ నుండి ఈ రోజు ఇతర దేశాలకు ధాన్యాన్ని ఎగుమతి చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసుకునే విధంగా ఇచ్చిన మాట ప్రకారం, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ తో పాటుగా గిట్టుబాటు ధరను అందించడం జరిగిందనీ కొనియాడారు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ షాపుల ద్వారా ప్రతి రేషన్ కార్డు లబ్ధి దారులను సన్న బియ్యాన్ని అందజేయడం జరిగిందన్నారు.ఈ రోజు పేద, ధనిక అనే తారతమ్యాలు లేకుండా ప్రతి కుటుంబం సన్నబియ్యం తిని సంక్షేమంగా ఉండే విధంగా ఒక విప్లవాత్మక మార్పును తీసుకురావడం జరిగిందనీ, రానున్న రోజుల్లో గత 10 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న, 10 లక్షల పైచిలుకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోబీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, మహిళ నాయకురాలు కళావతి, స్వప్న నాయకులు రామూర్తి, రవి, సుమన్, కుమార్, మల్లయ్య, విష్ణు, సురేష్, దేవేంద్రచారి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అజయ్, గణేష్, భాను తదితరులు పాల్గొన్నారు.



# 25వ చిత్రం కొత్త దర్శకుడితో?

'తండేల్' సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడమే కాకుండా రూ.100కోట్ల క్లబ్‌లోనూ అడుగు పెట్టారు కథానాయకుడు నాగచైతన్య . ప్రస్తుతం ఆయన 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండుతో ఓ మిథికల్ థ్రిల్లర్ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర కొత్త షెడ్యూల్ ఈ నెల రెండో వారంలో హైదరాబాద్‌లో మొదలు కానుంది. కాగా, ఇప్పుడీ సినిమా తర్వాత చైతూ చేయనున్న 25వ చిత్రంపై ఓ ఆసక్తికర వార్త వినిపిస్తోంది. కిశోర్ అనే ఓ కొత్త దర్శకుడు చెప్పిన కథ చైతన్యకు బాగా నచ్చిందని.. తన పాత్ర కూడా వైవిధ్యభరితంగా ఉండటంతో సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. నిర్మాణ వ్యవహారాలన్నీ ఓ కొలిక్కి వచ్చాక ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత వచ్చే అవకాశముంది.

# కొత్త సినిమా ప్రకటించిన నిహారిక.. హీరో ఎవరంటే..?



నిర్మాతగా ప్రేక్షకులకు విభిన్నమైన కథలను అందించాలనుకుంటున్నారు నటి నిహారిక . పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ వేదికగా ఆమె ఇప్పటికే 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రాన్ని నిర్మించారు. నిర్మాతగా తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా తన బ్యానర్‌లో రూపొందనున్న కొత్త సినిమా విశేషాలు పంచుకున్నారు. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రెండో ప్రాజెక్ట్‌గా ఇది సిద్ధం కానుంది. సంగీత్ శోభన్ హీరోగా ఈ సినిమా రూపొందనుంది. మానసా శర్మ దర్శకత్వం వహించనున్నారు. త్వరలో ఈ సినిమా షూట్ మొదలు కానుంది. ఇదే ఏడాదిలో దీనిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ టీమ్ ఫొటో షేర్ చేసింది. మరోవైపు, సంగీత్ హీరోగా నిహారిక నిర్మిస్తోన్న రెండో ప్రాజెక్ట్ ఇది. గతంలో వీరిద్దరి కాంబోలో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' అనే వెబ్ సిరీస్ తెరకెక్కింది. మధ్య తరగతి కుటుంబం నేపథ్యంలో రూపొందిన ఈ సిరీస్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.

## బాలీవుడ్ స్టార్స్ ఎవరూ రజనీకాంత్‌లా ఉండలేరు: ముకేశ్ ఖన్నా



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ఎంత సింపుల్‌గా ఉంటారో తెలిసిందే. తెరపై తప్ప మిగిలిన సమయాల్లో మేకప్ వేసుకోరు. తాజాగా ఈ విషయాన్నే బాలీవుడ్ నటుడు ముకేశ్ ఖన్నా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. రజనీ సింప్లిసిటీపై ప్రశంసలు కురిపించారు."బాలీవుడ్‌లో ఉన్న ఎంతోమంది అగ్రహీరోల కంటే రజనీకాంత్ గొప్ప వ్యక్తి. పెద్ద హీరో అయినప్పటికీ ఎప్పుడూ స్టార్‌లా కాకుండా సింపుల్‌గా ఉంటారు. బయటకు వెళ్లినప్పుడు మేకప్ వేసుకోరు. కనీసం విగ్ కూడా పెట్టుకోరు. అభిమానులను కలవడానికి వచ్చినప్పుడు కూడా సెలబ్రిటీలా కాకుండా సామన్య వ్యక్తిలా వస్తారు. బాలీవుడ్ స్టార్స్ ఎవరూ ఈ విషయంలో రజనీకాంత్‌లా ఉండలేరు. ముంబయిలో వాళ్లు మేకప్ లేకుండా తిరగలేరు. ఆయన రియల్‌స్టార్. ఆయన్ని ఇప్పటివరకూ నేను వ్యక్తిగతంగా కలవలేదు" అని చెప్పారు.ఇక ఇదే ఇంటర్వ్యూలో ముఖేశ్ మాట్లాడుతూ తనకు పెద్ద డైలాగులు చెప్పడమంటే ఇష్టమన్నారు. డైలాగులు లేని కారణంగా ఎన్నో సినిమాలను తిరస్కరించానన్నారు. విలన్ పాత్రలు చేయడం నచ్చదని చెప్పారు. రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడం కూడా ఆసక్తి ఉండదన్నారు. 'మహాభారతం' సీరియల్‌లో మొదట దుర్యోధనుడి పాత్ర ఇచ్చారని దానిని తిరస్కరించినట్లు తెలిపారు. ఆ తర్వాత భీష్ముడి పాత్ర వచ్చిందన్నారు. తాను ఎన్నో హాలీవుడ్ సినిమాలకు కూడా నో చెప్పినట్లు తెలిపారు.

## ప్రభాస్‌తో రెండోసారి?



'కల్కి 2898ఏడీ'లో కథానాయకుడు ప్రభాస్‌కు జోడీగా కనిపించి, ప్రేక్షకుల్ని మెప్పించింది బాలీవుడ్ భామ దిశా పటానీ . ఇప్పుడీ ఇద్దరూ మరోసారి జంటగా కనువిందు చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామా సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. దీంట్లో ఇద్దరు నాయికలకు అవకాశముండగా.. ఓ పాత్ర కోసం ఇప్పటికే ఇమాన్వీనిఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడా రెండో నాయిక పాత్ర కోసం దిశా పటానీని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై ఇప్పటికే చర్చలు మొదలైనట్లు ప్రచారం వినిపిస్తోంది. అయితే దీనిపై చిత్ర బృందం నుంచి పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఇది ప్రభాస్ - దిశా పటానీ కలిసి చేయనున్న రెండో చిత్రమవుతుంది. దీని తర్వాత వీళ్లిద్దరూ మళ్లీ 'కల్కి 2898ఏడీ' సీక్వెల్‌లోనూ సందడి చేసే అవకాశముంది.



# ఒట్టేసి చెబుతున్నా.. అందర్నీ నవ్విస్తుంది

"సకుటుంబ సపరివార సమేతంగానే కాక పరకుటుంబ సమేతంగానూ చూడదగ్గ చక్కని హాస్యభరిత చిత్రం 'సారంగపాణి జాతకం' . పూర్తిగా తెలుగు వాళ్లే నటించిన పరిపూర్ణమైన తెలుగు సినిమా ఇది" అన్నారు దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ. ఆయన దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించారు. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ.. "అన్ని వయసుల వారికి వినోదాన్ని అందించే ఆరోగ్యకరమైన హాస్యభరిత చిత్రమిది. ఈ సినిమా చూసేటప్పుడు తల్లిదండ్రులు తమ పిల్లల కళ్లు, చెవులకు చేతులు అడ్డు పెట్టాల్సిన అవసరం లేదు. ఈ చిత్రంలో తెలుగు వాళ్లు తప్ప పరభాషా నటులెవరూ లేరు. ప్రియదర్శితో కలిసి పని చేయడం చాలా ఆనందాన్నిచ్చింది" అన్నారు. "నా రెండో ఇన్నింగ్స్ మొదలైంది ఇంద్రగంటి తెరకెక్కించిన 'జెంటిల్‌మెన్'తోనే. ఆ తర్వాత మేము సుధీర్‌బాబుతో కలిసి 'సమ్మోహనం' చేశాం. ఈ రెండూ విజయంతో పాటు మంచి పేరును తెచ్చిపెట్టాయి. ఇప్పుడా విజయ పరంపరను 'సారంగపాణి జాతకం' కొనసాగిస్తుంది. ఓ మంచి కామెడీ సినిమా చేయాలన్న కోరిక ఈ చిత్రంతో తీరిపోయింది" అన్నారు నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్. హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. "ఒట్టేసి చెబుతున్నా.. ఇది అందర్నీ నవ్వించే సినిమా. ఈ నెల 18నుంచి తెలుగు ప్రేక్షకులకు సంపూర్ణ వినోదం అందనుంది. ఇంద్రగంటి దర్శకత్వంలో నటించాలన్న కల ఈ సినిమాతో నెరవేరింది" అన్నారు. ఈ కార్యక్రమంలో రూప, శ్రీనివాస్ అవసరాల, పీజీ విందా, నివితా మనోజ్, ప్రదీప్ రుద్ర, ప్రియా వడ్లమాని, సమీర భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అలియాతో పోలిక.. నాకు ఏమాత్రం నచ్చలేదు



బాలీవుడ్ నటి అలియాభట్ తో తనని పోల్చి చూడటంపై నటి షాలినీ పాండే స్పందించారు. వేరే నటితో తనని పోల్చి చూడటం తనకు ఏమాత్రం నచ్చలేదన్నారు. తనని తనలా గుర్తిస్తే చాలని ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు."ప్రేక్షకులు నన్నెంతగానో ప్రేమిస్తున్నారు. వారి ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. కొంతమంది నన్ను నటి అలియాభట్‌తో పోలుస్తూ తమ ప్రేమను తెలియజేస్తున్నారు. మనకు ఇండస్ట్రీలో ఇప్పటికే ఒక అలియా ఉన్నారు. కాబట్టి, ఆమెలా మరొకరు అవసరం లేదు. ఆమెలా ఉండాలని వేరొకరు అనుకోరు. ఎందుకంటే, ఆమె అద్భుతమైన నటి. సినిమాల్లోనే కాదు. నిజ జీవితంలోనూ ఆమె ఎంతో ఉన్నతంగా ఉంటారు. నేను కూడా ఆమె నుంచి ఎంతో స్ఫూర్తి పొందుతుంటా. ఎన్నో విషయాలు నేర్చుకోవాలనుకుంటా. అయితే ఆమెతో పోల్చి చూస్తుంటే మాత్రం పెద్దగా నచ్చదు. నన్ను నాలా గుర్తిస్తే చాలు. నాకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలనేది నా ఉద్దేశం" అని షాలినీ పాండే తెలిపారు.సినిమాల్లో రాణించాలనే ఉద్దేశంతో షాలినీ ఇంటినుంచి వచ్చేసిన విషయం తెలిసిందే. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి'తో ఆమె హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో సినిమాలు, సిరీస్‌లు చేస్తున్నారు. షాలినీ పాండే ఇటీవల నటించిన వెబ్‌సిరీస్ 'డబ్బా కార్టెల్'. షబానా అజ్మీ, జ్యోతిక కీలక పాత్రల్లో నటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా పరిశ్రమలోకి అడుగుపెట్టడం వల్ల కెరీర్ ఆరంభంలో తాను కూడా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నానని ఆమె చెప్పారు. తొలినాళ్లలో ఓ దర్శకుడు తనతో ఇబ్బందికరంగా ప్రవర్తించాడని తెలిపారు. అందరి ముందు అతడిపై కేకలు వేశానని వెల్లడించారు. అలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు ఎలా రియాక్ట్ కావాలో తాను తెలుసుకున్నానని చెప్పారు.